వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 17 సెప్టెంబర్ 2024

### మలాద్ - నబీ పండగ సందర్భంగా

## నమాస్ గిరి దర్గాలో మంత్రి ప్రార్ధనలు

**రాయచోటి, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**

రాయచోటిపట్టణంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన నమాస్ గిరి దర్గాలో సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ముస్లిం సోదరులకు మిలాద్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

**దువ్వూరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**

మహమ్మద్ ప్రవక్త జన్మదినం సంధర్భంగా మిలాద్ ఉన్ నబి పండుగను పురస్కరించుకొని దువ్వూరు మండల కేంద్రంలో ముస్లిలు మిలాద్ ఉన్ నబి వేడుకలు ఘణంగా నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త పేరును స్మరించుకుంటూ, భక్తి గీతాలు పాడుకుంటూ ఉర్దూ పాఠశాల వద్ద నుండి మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారిలో అన్నదానం నిర్వహించి పండ్ల రసాలు అందించారు.



# నియోజకవర్గ ప్రజలందరి రుణం తీర్చుకుంటా..

- నాకు మంత్రి పదవి ప్రజలు పెట్టిన భిక్ష
- 15 వేల కోట్లతో రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తాం
- నియోజకవర్గ ప్రజల ప్రేమ,అభిమానం ఎన్నటికీ మరవలేను
- నేను ఎప్పటికీ ఒకేలాగా ఉంటాను అదే చొక్కా...అదే చెప్పులు...అదే స్టైల్...
- రాబోయే ఐదు సంవత్సరాలలో రాయచోటి రూపు రేఖలు మారుస్తా

**లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**

నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం లక్కిరెడ్డిపల్లె ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భారీ జన సందోహం మధ్య అట్టహాసంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజల ప్రేమ, అభిమానం ఎన్నటికీ మరువలేనని రాబోయే ఐదు సంవత్సరాలలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి వర్గంలో చోటు ఇవ్వడం ఆయనను జీవితంలో ఎన్నడు మరవలేనన్నారు. నాకు మంత్రి పదవి రావడంతో రాష్ట్రంలోనే రాయచోటి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ప్రజలు రుణాన్ని తీర్చుకుంటానన్నారు. నేను మంత్రి అయినప్పటికీ ఎప్పటకి ఒకే లాగా ఉంటానని గతంలో ఎలా ఉన్నానో అదే చొక్కా..అవే చెప్పులు..అదే స్టైల్..నాలో ఎటువంటి మార్పు రాదని ప్రజలకు భరోసానిచ్చారు. 22 సంవత్సరాల నా రాజకీయ జీవితంలో ఎన్నో కష్టాలు ఎదురుకున్నాని నేడు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించి ఒక గొప్ప స్థాయికి తీసుకొచ్చిన నియోజకవర్గ ప్రజలకు ఏమిచ్చినా మీ రుణం తీర్చుకోలేనని రాబోయే రోజులలో ఎవరికి లొంగకుండా జీవితాంతం ప్రజల కోసం పనిచేస్తునన్నారు. రాయచోటి అంటే ఎవరికీ తెలియని ఈ ప్రాంతాన్ని నేను మంత్రి అయ్యాక 175 నియోజకవర్గాలలో రాయచోటి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. గతంలో ఏ మంత్రి చేయని విధంగా ప్రభుత్వం ఏర్పడిన 90 రోజులకే అవసరాన్ని బట్టి రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని వేల నూతన బస్సులను ప్రారంభించి రవాణా శాఖకు ఒక గుర్తింపు తీసుకరావడం జరిగిందన్నారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు వివిధ పనులలో నిమగ్నమై సమయానికి భోజనం తినకుండా ప్రజలకు ఎలాంటి పనులు చేస్తే మేలు జరుగుతుందని నిరంతరం వారి సంక్షేమం కోసం ఆలోచించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడి కేవలం మూడు నెలల మాత్రమే పూర్తియిందని రాబోయే ఐదు సంవత్సరాలలో ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజలకు మరింత చేరువుతున్నారు. గత ప్రభుత్వంలో పేదల భూములు లాక్కోవడం, భూములను ఆన్లైన్ నుంచి తొలగించడం, కొట్టడం, తిట్టడం వంటి అనేక సంఘటనలు జరిగాయని అవన్నీ దృష్టిలో ఉంచుకొని నేడు అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళుతున్నానన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో సామన్య ప్రజలకు కూడా గౌరవం కల్పించి ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరుగుతుందన్నారు. పనిచేయని అధికారులను సహించేది లేదని హెచ్చరించారు. రాయచోటి నియోజకవర్గంలో శాశ్విత నీటి సమస్య పరిష్కరించేందుకు ఈ 90 రోజుల కాలంలో 56 నూతన బోర్లు వేసి మంచినీటి సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు. త్వరలో 15 వేల కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. కడప నుంచి రాయచోటి వరకు నాలుగు లైన్ల రహదారి ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గతంలో ఏ ఉద్యోగం పొందాలన్నా లంచాలు అడిగే వారిని నేడు ఒక్క రూపాయి కూడా లంచం తీసుకోకుండా కరెంట్ ఆఫీస్ లో అర్హులకు ఫ్రీగా ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇది పేదల ప్రభుత్వమని ఎవరు కూడా అధికారులకు ఒక రూపాయి కూడా ఇవ్వకుండా పనులు చేయించుకోవాలన్నారు. పేదల ఆకలి తీర్చడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం తిరిగి అన్నా క్యాంటీన్లు ప్రారంభించడం జరుగుతోందని త్వరలో రాయచోటి పట్టణంలో అన్న క్యాంటీన్ ను ప్రారంభించడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో ప్రతి ఒక్కరు పార్టీ అభివృద్ధికి చేయాలన్నారు. టిడిపి కార్యాలయం ప్రారంభోత్సవం సందర్బంగా స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం నుంచి నూతన టిడిపి కార్యాలయం వరకు భారీ జన సంద్రోహం మధ్య వారి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ లక్కిరెడ్డిపల్లె పట్టణంలోని మూడు రోడ్ల సర్కిల్ కు చేరుకోగానే టిడిపి నాయకులు రాష్ట్ర రవాణా, శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి క్రేన్ తో గజమాలవేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి, టిడిపి యువ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, గాజుల ఖాధర్ భాషా, మదన్ మోహన్, బోనమల ఖాదర్ వలి, అర్చన మదన్ మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు జయరాం, మాజీ జెడ్పిటీసీ రెడ్డయ్య యాదవ్, ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి, కాంట్రాక్టర్ పాపయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు వెంకట్రామ రాజు, రాజంపేట తెలుగుయువత అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి, డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్, ఆరీఫుల్లా, కొనంపేట లక్ష్మి నారాయణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు యాదవ్, దేవానంద రెడ్డి, జనార్ధన్ రెడ్డి, యాగంటి సుధీర్, సురేంద్రా రెడ్డి, చెన్న కృష్ణా రెడ్డి, ధర్మరాజు. కావలి ఆంజనేయులు, నసురిద్దీన్, బషీర్, జయచంద్రా రెడ్డి, సుదర్శన్ బాబు, బాబా ఫక్రుద్దీన్, విశ్వనాథ గంట వెంకటకృష్ణ, మూగి వెంకటరమణ, మాండ్ల రామంజనేయులు, సంజీవ రాజు, రాయచోటి నియోజకవర్గంలో రాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం మండలాల టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు భా రీ సంఖ్యలో హాజరయ్యారు.









### 17 నుంచి అక్టోబరు 2 వరకు

## స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు

**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**రాయచోటి, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**

ఈనెల 17 నుంచి అక్టోబరు 2 వరకు స్వభావ్ స్వచ్ఛతా - సంస్కార్ స్వచ్ఛత అనే ఇతివృత్తంతో స్వచ్ఛతాహి సేవా - 2024 కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లాలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో స్వచ్ఛ భారత్ మిషన్‌ను ప్రారంభించి 10 సంవత్సరాలు అయిన సందర్భంగా దేశవ్యాప్తంగా ఈనెల 17 నుంచి అక్టోబరు 1 వరకు స్వభావ్ స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛత అనే ఇతి వృత్తంతో స్వచ్ఛతాహి సేవా పరిశుభ్రత కార్యక్రమాలు, 2న స్వచ్ఛభారత్ దివస్‌ను నిర్వహిస్తున్నామన్నారు. యువత, సహాయక సంఘాలు, కళాశాల విద్యార్థులు, రైతులు స్వచ్ఛంద సంస్థలు తదితరులతో కూడిన ప్రజా సమూహం సహాయంతో శ్రమదానం ద్వారా పరిశుభ్రపరచడం, సఫాయి మిత్రులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సక్రమంగా అందించడం తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. 2న జాతిపిత మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి అవార్డులు, సఫాయి మిత్రులకు సన్మానం ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు పెద్దఎత్తున ప్రజలందరి భాగస్వామ్యంతో శ్రమదానం ద్వారా అపరిశుభ్ర ప్రాంతాలను పరిశుభ్రపరచే సంపూర్ణ స్వచ్ఛత కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజలు పెద్దఎత్తున స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## నేడు బ్రహ్మంసాగర్ ఎడమ కాలువ ద్వారా నీరు విడుదల

**బద్వేలు, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :**

బ్రహ్మం సాగర్ బిజివేముల వీరారెడ్డి ఎడమ కాలువ ద్వారా మంగళవారం బద్వేలు టీడీపీ యువ నాయకులు రితేష్‌రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుదాకర్ యాదవ్, ఎంపీ పుట్టా మహేష్ యాదవ్‌లతో కలిసి నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు. కావున బద్వేలు టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## ప్రతి వ్యక్తి ఎదుగుదలకు ముఖ్య కారణం గురువు

**బద్వేలు, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :**

తమకు విద్యను బోదించిన గురువులలో ఉత్తములు విద్వాన్ గానుగపెంట హనుమంతరావు అని మైదు కూరు శాసనసభ్యులు, మాజీ టీటీడీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం పట్టణం లోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో హనుంమతరావు 78వ జన్మదిన వేడుకలు నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ నైతిక విలువలు, దేశభక్తి, సేవాబావము వంటి వాటిపై మాకు నాడు విద్యను బోధించే రోజులలో ఆయన చెప్ప డం వలననే నేడు ఈనాడు ఈ స్థితిలో ఉన్నానని, అక్షరబిక్ష పెట్టి గురువు హనుమంతరావు ఏమిచ్చి రుణం తీర్చుకోగలనన్నారు. తల్లి, తండ్రి తర్వాత గురువును ఆరాధనీయుడుగా మన సంస్కృతి పేర్కొం దన్నారు. అలాంటి గురువును సన్మానించుకోవడం తన పూర్వజన్మసుకృత మన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, ప్రముఖ రంగస్థల నటుడు మదుబాబు, తిక్కన మహాకవి లలిత పీటం అధ్యక్షులు ఆలూరి శిరోమణి శర్మ, రాయచోటికి చెందిన అష్టావదాని లోకా జగన్నాథశాస్త్రి, మాడుగుల శివశ్రీశర్మ, తెలుగు భాష సంఘం సహాయ కార్యదర్శి వెంకటరమణ, జానపగాయకులు ఓబు లేసు, ప్రజా చైతన్య నాటకళా మండలి అధ్యక్షులు లింగం, ఒగ్గు కళాకారులు గాలమయ్య, రవి కళ్యాణ్, నాగరాజు పట్టణ అభివృద్ధి కమిటి అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గురుమూర్తి, గౌరవాధ్య క్షులు సతీష్‌రెడ్డి, పెన్షన్ సంఘ ప్రతినిధులు రాధాక్రిష్ణ, శంకరయ్య, కత్తి బ్రహ్మయ్య, గంగన్న, మహబూ బ్‌బాష తదితరులు పాల్గొన్నారు.



## విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకోవాలి




**కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**

యువ శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకోవాలని కడప ఎమ్మెల్యే రెడ్డ ప్పగారి మాధవిరెడ్డి, కడప జిల్లా తెదేపా అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఆదివారం మోక్షగుండం విశ్వేశ్వరయ్య 164వ జయంతి 57వ ఇంజినీరింగ్ డే సందర్భంగా నగరంలోని ఇంజినీరింగ్ భవన్ నందు ఏర్పాటు చేసిన సమావేశానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు రఘునాథ్, వర్ధ రాజన్, వెంకటేశ్వర్లు, ఆదినారాయణరెడ్డిలు మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూ మొదలుకొని దాదాపు వంద సంవత్సరాల నుంచి మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని ఇంజినీరింగ్ డేగా మనం జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రపంచ దేశాలలలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలు మరువలేనివని కొనియాడారు. భారతదేశంలోనే కాకకుండా రష్యా, అమెరికా తదితర దేశాలలో ౹సేవలందించారని తెలిపారు. మహా మేధావి ని యువ ఇంజినీర్లు ఆదర్శంగా తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంజినీర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు

**కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**

ఉచితంగా 2, 4వ ఆదివారాలు ఉచితంగా బీపీ షుగర్ పరీక్షలు చేయబడునని నారాయణాద్రి మెడికల్స్ యజమానికే లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపారు. నూతనంగా లోహియా నగర్ బిల్టప్ సర్కిల్ వద్ద సోమవారం నారాయణాద్రి మెడికల్స్ ప్రారంభించామని తెలిపారు. క్యాన్సర్, గుండె, షుగర్ మరియు చిన్నపిల్లల మెడిసిన్ తదితర అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించిన మందులు మా వద్ద లభిస్తాయని తెలిపారు. ముఖ్యంగా మన కడప పట్టణ ప్రజలకు ప్రత్యేక డిస్కౌట్‌తో ఫ్రీ హోం డెలివరీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## కుందూనది ఒడ్డున గుర్తు తెలియని మహిళ శవం

**రాజుపాళెం, సెప్టంబరు16, ప్రభాతవార్త.**

మండల పరిధిలోని వెల్లాల గ్రామం సమీపంలోని కుందూనది ఒడ్డున గుర్తుతెలియని మహిళ శవంను సోమవారం గుర్తించి విఆర్ఓ రాజశేఖరరెడ్డి ఇచ్చిన పిర్యాదుతో ఏయస్ఐ సిద్దయ్య కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కుందూనది ప్రవాహంలో కొట్టుకొచ్చి నదిలోని చెట్లకు తగులుకొని ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు, దీంతో గుర్తుపట్టలేన్నంతగా మహిళ శవం మారిపోయినట్లు ఆయన తెలిపారు. ఈ శవంను కుందూనది బ్రిడ్జి క్రిందబాగంలో గుర్తించారు, ఆమహిళ వయస్సు 55 నుండి 60 సంవత్సరాల లోపు ఉంటుందని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి “ప్రజాదర్బార్’ 4 లో

గ్రామ పంచాయతీలలో స్వచ్ఛత సాహి కార్యక్రమాలు 3 లో

ఘనంగా మిలాదున్‌నబీ ఉత్సవాలు లోపలి పేజీలో

## రాజంపేట సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**రాజంపేట అర్బన్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**

రాజంపేట సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం ఓబుళవారిపల్లె మండల పర్యటనకు వెళుతున్న మంత్రికి రాజంపేటలో టిడిపి రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్‌లో ఘన స్వాగతం పలికారు. పలువురు టిడిపి నేతలు వివిధ సమస్యల పరిష్కారానికి మంత్రికి వినతిపత్రం అందజేశారు. మంత్రికి స్వాగతం పలికిన వారిలో టిడిపి సీనియర్ నేత మల్లెల సుబ్బరాయుడు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వేణుగోపాల్, స్థానిక టిడిపి నేతలు మల్లెల సురేంద్ర, మున్సిపల్ కౌన్సిలర్లు తుపాకుల అశోక్, తేజాల ఆనంద్, మేకల కృష్ణ, మేడా ముని తదితరులు పాల్గొన్నారు.

### ఇంటి స్థలాల కోసం పాత్రికేయులు మంత్రికి వినతి

పాత్రికేయులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికు వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వ హయాంలో పాత్రికేయులకు అన్యాయం జరిగిందని మంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు. పోలికి సమీపంలో అనువైన స్థలం ఉందని పాత్రికేయులకు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్‌తో చర్చించి పాత్రికేయులకు న్యాయం చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

## ఖాజీపేల విధ్యార్ధులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

**ఖాజీపేట, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**

ఖాజీపేట మండలంలోని స్థానిక బాయ్స్ హైస్కూల్, కస్తూర్బా స్కూల్, గర్ల్స్ హైస్కూల్, మోడల్ స్కూల్, ఆంజనేయ కొట్టాల పరమేష్ స్కూల్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మండల కార్యదర్శి అభినయ్ మాట్లాడుతూ ఖాజీపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు అలాగే టీచర్ల కొరత ఏర్పడతూ ఉందని, ముఖ్యంగా జడ్పీహెచ్ఎస్ బాయ్స్ హైస్కూల్ నందు క్లాస్ రూమ్ చుట్టూ పరిశుభ్రంగా ఉండే విధంగా చేయాలని విధ్యార్థులు అభ్యసించడానికి కంప్యూటర్‌లు పనిచేసే విధంగా చూడాలి, చదువుతో పాటు ఆట స్థలం ఏర్పాటుచేయాలని, అలాగే కస్తూర్బా స్కూల్ నందు విద్యార్థులు మరుగుదొడ్లుతో చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదేవిధంగా ఆంజనేయ కొట్టాలు అప్పర్ ప్రైమరీ స్కూల్ నాడు నేడు పనులు పూర్తి కాకపోవడం వల్ల మందు బాబులకు నిలయంగా మారిందని అన్నారు. మోడల్ స్కూల్ నందు వంటగది లేక వంట చేయడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి వెంటనే ప్రభుత్వ అధికారులు ఖాజీపేట విద్యార్థులకు న్యాయం చేసే విధంగా వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సునీల్, హేంసుందర్ రెడ్డి పాల్గొన్నారు.



## భూమిరెడ్డి రవికళ్యాణ్ కు ప్రతిభ పురస్కారం.

మైదుకూరు,సెప్టెంబర్ 16,ప్రభాతవార్త:



ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చేతుల మీదుగా భూమిరెడ్డి రవి కళ్యాణ్‌కు శాలువాతో సన్మానం.కడప జిల్లా బద్వేల్ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవన ములో సంగీత,సాహిత్య లలిత కళా ఉత్సవాలు సెప్టెంబర్ 16వ తేదీ ఓమవారం,ఉదయం 10 గంట లకు ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనము ఆవర ణంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్య క్రమానికి మైదుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే,టిటిడి మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యా దవ్, హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమంలో భూమిరెడ్డి రవి కళ్యాణ్ కు సభా వేదికపై శాలువాతో సత్కరించడం జరిగింది.

## పేద విద్యార్థులకు ఆదర్శ ప్రాయంగా నిలిచిన మహేష్ యాదవ్

రామాపురం, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:



మెడికల్ సీటు సాధించిన మహేష్ యాదవ్ పేద విద్యార్థులకు ఆదర్శ ప్రా యంగా నిలిచాడు. మండలంలోని నల్లగుట్ట పల్లి పంచాయతీ బి.రాచపల్లి చెం దిన పాతూరి వెంకటరమణ గంగాదేవిలా కుమారుడు మహేష్ యాదవ్, చిన్న తనంలోనే తండ్రిని కోల్పోయి జీవనోపాధి కోసం తల్లి గల్ఫ్ దేశాలకు వెళ్లి లక్కి రెడ్డిపల్లి మండలం గొల్లపల్లిలో అమ్మమ్మ మేనమామ (ఏఈఓ) చెల్లు గంగ ప్రసాద్ వారి సహకారంతో వారి వద్ద ఉంటూ చక్కగా చదువుకొని నీట్ పరీ క్షలో 637 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 881 ర్యాంకు సాధించి ఒం గోలు ప్రభుత్వ మెడికల్ క ఆలేజీలో ఓపెన్ క్యాటగిరిలో సీటు సాధించాడు. మహేష్ విద్యాభ్యాసం రామాపురం గౌతం హైస్కూలులో 1 నుంచి 3 వరకు, 4 నుంచి 7 వరకు రాజు హైస్కూలు, 8 నుంచి 9 వరకు రామాపురం హైస్కూల్లో చదివాడు. 10 నుంచి ఇంటర్ వరకు భాష్యం కళాశాల గుంటూరు నందు విద్యాభ్యాసం కొనసాగించాడు. మెడికల్ సీటు కోసం గోషాలై విజయవాడ కోచింగ్ సెంటర్ నందు కోచింగ్ చేశాడు. నీట్ పరీక్షలో 637 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 881 ర్యాంకు సాధించి ఎంబీబీఎస్ సీటు సాధించారు. మండలంలో పలువురు మహేష్‌బాబు యాదవ్‌ను అభినందిస్తున్నారు.

## లాయర్ ద్వారా బేరసారాలు చేయడం తగవు

సిద్దవటం, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:



పేరు చెప్పేందుకు ఇష్టపడని ఓ లాయర్ ద్వారా బేరసారాలు చేయడం తగవని రాజంపేట జనసేన సమన్వయకర్త అతికారి దినేష్ మండిపడ్డారు. మండల కేంద్రమైన సిద్దవటంలో సోమవారం ఆయన విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎఫ్ఓ వివేక్ వెనక ఉన్న వైకాపా నేతలెవరో వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, మాజీ అటవీశాఖామంత్రి పె ద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి చెబితే డీఎఫ్ఓ గ్రా వెల్ మైనింగ్ చేయించారేమోనని వెల్లడించాలని తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో అన్నమయ్య జిల్లా డీఎఫ్ఓ వివేక్‌పై స్పెషల్ స్క్వాడ్ డీఎఫ్ఓ శివకుమార్ విచా రణ చేసి 500 లోపల 200 మీటర్ల రేడియస్ రిజర్వ్ ఫారెస్టులో గత వైసీపీ పాలనలో పాలకొండను తవ్వి చెయ్యేరు నదిలో గ్రావెల్ మైనింగ్ చేసి రోడ్లు వేశారన్నారు. ఇసుక రీచ్ పేరుతో ఇసుక తరలింపునకు పాల్పడ్డారన్నారు. కొండలను తవ్వేసి ప్రకృతిని నాశనం చేయడంపై తాను గతంలో దినేష్ డీఎఫ్ వివేక్‌కు అర్జీ ఇచ్చేందుకు యత్నించానని డీఎఫ్ అర్జీని తీసుకోకపోగా అర్జీ ఇవ్వడానికి వచ్చిన తనపై డీఎఫ్ఓ వివేక్ ఆగ్రహించడమే కాక పరుష పదాలతో దూషించారని వాపోయారు. ఇటీవల పవన్ కళ్యాణ్ రాజంపేట పర్యటనకు వచ్చినప్పుడు ఆర్‌అండ్‌బీ బంగ్లాలో డీఎఫ్ఓ వివేక్‌పై ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ విషయంపై స్పందించిన డీప్యూటీ సీఎం వివేక్‌పై విచారణ చేపట్టమని అధికారులకు ఆదేశాలు జారీ చేశా రన్నారు. ఈ మేరకు యంత్రాలతో తవ్విన పాలకొండ సంఘటన స్థలంలో విచారణ చేపట్టిన స్పెషల్ స్క్వాడ్ డీఎఫ్ఓ శివకుమార్ మూలంగా తన ఉద్యోగం పోతోందని డీఎఫ్‌వో వివేక్ ఓ పేరొందిన లాయర్ ద్వారా డబ్బులు ఎరచూపుతూ తద్వారా తనకు రాయభారం పంపారని, ఇది మంచి సంప్రదాయం కాదని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు వారికి నేను అలా లొంగే రకం కాదని వెల్లడించామన్నారు. నన్ను ఎవరూ కొనలేరని నేను ప్రజా సేవకే కేవలం రాజకీయాల్లోకి వచ్చానని స్పష్టం చేశారు. నాకు బతకడానికి ఆ దేవుడు దయవల్ల ఎంతో కొంత ఉందని ఇలా అక్రమ సంపాదనకు లొంగనని దినేష్ తెలిపారు.

## వినాయక స్వామి వారి లడ్డు ప్రమాదానికి భారీగా వేలం

పెండ్లిమర్రి, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:



మండలంలోని నందిమండలం గ్రామంలో వినాయక నిమజ్జనం సందర్భంగా స్వామి వారి లడ్డును వేలం పాట నిర్వహించారు. నందిమండలానికి చెందిన డీలరు అసోసి యేషన్ అధ్యక్షుడు పంగా చంద్రశేఖర్ లడ్డు ను రూ.1.01లక్షకు దక్కించుకున్నారు. స్వా మి వారి లడ్డును మండపం నుంచి ఆయన ఇంటి వద్దకు భారీగా బాణాసంచా పేలుస్తూ డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లారు. వినాయకునికి పూజలు నిర్వహించి వైభవంగా నిర్వ హించారు. అలాగే మస్తాన్ స్వామి డాలరును రూ.20వేలకు దక్కించుకున్నారు.

## మిలాదున్నబీ ఉత్సవాలలో రక్తదాన శిబిరం

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:



మిలాదున్నబీ ఉత్సవాలలో భాగంగా సోమవారం రక్తదాన శిబి రాన్ని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమీర్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నండిన యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపుని చ్చారు. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న మసీదు ప్రాంగణంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అలీ తొలి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ ప్రముఖులు సుభాన్ బాషా, ఆర్కే అబ్దుల్ రాయల్ కరీముల్లా, షంషీర్ తారిక్, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఈద్ మిలాదున్నబీ పండగ సందర్భంగా అన్నదానం

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

కడప నగరం రవీంద్రనర్‌లో ఉన్న రాజ్ ఫంక్షన్ హాలు ఫజర్ నమాజ్ అనంతరం ఫాతెహా చేసి పీఠా ధిపతి హుసేనీ బాషా షామీరీ ఫాతెహా చదివింపులు నిర్వహించారు. డా.అబ్దుల్లా అలియాస్ అక్మల్ ఎంబీ బీఎస్ అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఏటా మొహమ్మద్ ప్రవక్త పేరుతో డా.అక్మల్, తండ్రి ఫర్హతుల్లా బార్కీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతి ఉసైని బాషా తెలిపారు. ఈ కార్యక్ర మంలో మైనార్టీ నాయకులు మరియు మాజీ కార్పొరేటర్లు, ఉపాధ్యాయులు అనేక మంది అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలలో స్వచ్ఛత సాహి కార్యక్రమాలు

పీలేరు, సెప్టెంబరు 16ప్రభాతవార్తః

నేటినుంచి అక్టోబరు 02 వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రతి గ్రామ పంచా యతీలలో స్వచ్ఛత సాహి కార్యమాలు నిర్వహించబడుతాయి. ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామ పంచాయ తీలో వివిధ రకాల పరిశుద్ధ కార్యక్రమాలు డ్రైనేజీ కాలువల పూడిక తీత, రోడ్డుపక్కలలో నిల్వ ఉన్న చెత్త తొలగించడం, వాటర్ ట్యాంకులు శుభ్రపరచడం తదితర పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి అక్టోబరు 02న అన్ని గ్రామాలలో స్వచ్ఛ గ్రామాలుగా చేసి అనంతరం 02వ తేదీ గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ప్రతి పల్లెలో ప్రజలకు పారిశుద్ధ్యంపై అవగాహన కార్యక్రమాలు వివిధ రకా లుగా ర్యాలీలు నిర్వహించాలి, పాఠశాల, కళాశాలలో క్విజ్ పోటీలు నిర్వహించాలి, పారిశుద్ధ్య కార్మికుల యొక్క ఆరోగ్యాన్ని దష్టిలో ఉంచుకుని వారికి హెల్త్ క్యాంపులు నిర్వహించాలి, వారిని ప్రభుత్వ సంక్షేమ పథకాలలో భాగస్వాములను చేయడం, వారికి హెల్త్ కార్డులు ఇప్పించడం వంటి కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. పై కార్యక్రమాలన్నీ ప్రతి గ్రామ పంచాయతీలోను ఆయా పం చాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో 15రోజులు పాటు నిర్వహించాలని ఎంపీడీఓ కోరారు.

## ఘనంగా క్షౌర వత్తిదారుల దినోత్సవం

పీలేరు, సెప్టెంబరు 16 ప్రభాతవార్తః

ప్రపంచ క్షౌర వత్తిదారుల దినోత్సవం సందర్భంగా సోమవారం తిరుపతిరోడ్డు మార్గంలోని నాయిబ్రా హ్మణ కాలనీలో పెద్ద ఎత్తున్న సంబరాలు చేసుకున్నారు. నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షులుఆంజి ఆధ్వ ర్యంలో సోమవారం పెద్ద ఎత్తున కేకు కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. సమాజానికి నాయి బ్రాహ్మ ణులు అవసరాన్ని ఆంజి వివరించారు. ఆత్మ గౌరవంతోనే కుల వత్తినే నమ్ముకుని సమాజానికి సేవలు అందిస్తున్నామని తమ సామాజిక వర్గ ప్రజల అభివద్ధికి ప్రభుత్వం సహకారం అందించాలని ఆయన వి జ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో వెంకటేష్, ముఖేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## అంటువ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన

పీలేరు, సెప్టెంబరు 16 ప్రభాతవార్తః



తేలికపాటి నివారణ చర్యలతో అంటు వ్యాధులు అదుపు సాధ్యమని మలేరి యా సబ్‌యూనిట్ అధికారి విద్యాసాగర్, హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య సంయుక్తం గా పేర్కొన్నారు. సోమవారం గూడరేవు పల్లె పంచాయతీ రామానాయక్‌తాండాలో అంటువ్యాధుల అదుపు అంశంపై అక్కడ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా హెచ్ఈ కొం డయ్య సూచనలిస్తూ దోమకాటు ఆరోగ్యా నికి చేటు అని ప్రతి ఒక్కరి ఆరోగ్యం కో సం గహాలలో దుమ్ము దూళి పడకుండా, ఈగలు వాలకుండా మూతలు పెట్టాలని చెత్తాచెదారాన్ని ని వాసానికి దూరంగా వేసి మన్నుకప్పాలని, వ్యక్తిగత మరుగుదొడ్లను మాత్రమే వందశాతం శాస్త్రీయంగా వినియోగించాలని, నీటిని 20 నిమిషాలు మరుగబెట్టి చల్లార్చి తాగాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉం చుకోవాలన్నారు. ఆహార పదార్థాలు కలుషిత నీటిని తాగడం వల్ల అతిసార, పచ్చ కామెర్లు, టైఫాయిడ్ తదితర వ్యాధులు విజంభించే అవకాశం ఉందని కావున వ్యాధులు ఎలా వస్తాయి, ఎలా రావు అనే ప్రాథమిక సమాచారం ప్రతి ఒక్కరికి అవసరమని హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య గ్రామీణులకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో సబ్‌యూనిట్ అధికారి విద్యాసాగర్, హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, శ్రీనివా సులు, ఆశ కార్యకర్తలు అనిత ప్రజలు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలి

కేవి.పల్లె, సెప్టెంబరు 16 ప్రభాతవార్తః

మండలంలో ఉన్న ఝరికోన ప్రాజెక్టులో కార్మికులుగా పనిచేస్తున్న దాదాపు 49 మందికి పెండింగ్‌లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించాలని ఏఐటీయూసీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు టీఎల్ వెంకటేష్ డిమాం డు చేశారు. సోమవారం మండలంలోని తిమ్మాపురం గ్రామం నారమాకులమిట్టలో ప్రాజెక్టు కార్మికు లతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ దాదా పు 10 నెలలు నుంచి ఝరికోన ప్రాజెక్టులో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు రాక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీరికి వచ్చేది అరాకొర జీతాలు అది కూడా రాకపోవడంతో కుటుంబ అవసరాలు, పిల్లల చదువులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చిరుస్థాయి కార్మికులకు ప్రభుత్వం సక్ర మంగా జీతాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఝరికోన ప్రాజెక్టులో పనిచేస్తున్న కార్మికులు కష్టపడుతూ ప్రజలకు నీటి సమస్య రాకుండా పరిష్కరిస్తూ గొడ్డుచాకిరి చేస్తున్నాయన్నారని, రాష్ట్ర వ్యాప్తంగా పారి శుద్ధ్య కార్మికులకు వాటర్ సప్లై కార్మికులకు నెలవారి జీతాలు పెండింగ్‌లో లేకుండా ఇవ్వాలని వారు డి మాండు చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఆనందబాబు, నాగరాజ, యర్రయ్య, శివభరత్‌రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

## 14వ రోజుకు చేరిన ఆప్కాస్ సిబ్బంది నిరసనలు

మదనపల్లె, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :



తమకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చే స్తూ మదనపల్లె ప్రభుత్వ సర్వజన భోదనా ఆ సుపత్రిలో జీడీఏలు సోమవారం ఉదయం ఆ సుపత్రి వద్ద ఆందోళన చేశారు. 14వ రోజు ని రసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భం గా ఏఐటియుసి పట్టణకార్యదర్శి తిరుమల, ముబారక్, చంద్రా, మల్లికార్జున, సుబ్రమ ణ్యం, మాధవి, రేవతి, తులసి, ప్రభావతిలు మాట్లాడుతూ అవుట్‌సోర్సింగ్ కార్మికులు 26మంది పనిచే స్తున్నారని వారిలో 22మందికి 7నెలలుగా నలుగురికి 13నెలలుగా జీతాలు ఇవ్వకుండా వెట్టిచాకిరి చేయి స్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరారు. వెంటనే సంబం ధిత ఉన్నతాధికారులు, కలెక్టర్ స్పందించి ఆప్కాస్ సిబ్బందికి పెండిగ్‌లోని జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలి

మదనపల్లె, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :




ఆదర్శ పాఠశాలలోని సమస్యలను రాష్ట్ర ప్ర భుత్వం పరిష్కారం చేయాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. స్థా నిక ఎస్టియూ భవన్‌లో సోమవారం చిత్తూ రు, అన్నమయ్యజిల్లాల ఆదర్శ పాఠశాలల ఉ పాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న మోహన్‌రెడ్డి మా ట్లాడతూ ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 010ద్వారా జీతాలు చెల్లిస్తున్నారని పాఠ శాలలను ప్రభుత్వం విలీనం చేసునందున సర్వీస్‌రూల్స్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. ఉపాధ్యక్షులు మునిరత్నం మాట్లాడుతూ ఉపాధ్యాయులకు వెంటనే హెల్త్‌కార్డులు, మెడికల్ రీయం బర్స్‌మెంటు సౌకర్యాలను కల్పించాలని తెలిపారు. ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులు పనిచేస్తూ మర ణిస్తే వారి కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టి ఆదుకోవాలన్నారు. జిల్లా కార్యదర్శి మోహన్ మురళి మాట్లాడుతూ పాఠశాలల్లోని ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. అనంతరం అన్నమయ్య, చి త్తూరుజిల్లాల నూతన కార్యవర్గం ఎన్నుకొన్నారు. జిల్లా అధ్యక్షులుగా చెన్నూరి బాలాజి, ప్రధాన కార్యదర్శి మోహన్‌మురళి, మహిళా జిల్లా అధ్యక్షురాలు శెట్టిపల్లి శివకుమారి, మహిళా కార్యదర్శిగా యోజనాగాంధీ, మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు జయలక్ష్మిలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో మోడల్‌స్కూల్, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, హెచ్‌ఎం. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసి బస్సుసర్వీసు ప్రారంభం

మదనపల్లె, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :

స్కూల్ విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసి బస్సు సర్వీసును వేసినట్లు డిపో మేనేజర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. గుర్రంకొండ-మదనపల్లె రూట్ సర్వీసులో ఒక బడి బస్సును వేయాలని మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి ఆదేశించడంతో ఆయన ఆదేశాల మేరకు ఒక బడిబస్సు సర్వీసును వేయడం జరి గిందన్నారు. ఈ బస్సు సర్వీసు మంగళవారం ఉదయం మదనపల్లె నుంచి 6గంటలకు బయలుదేరు తుందని, తిరిగి 7.30గంటలకు గుర్రంకొండ నుంచి బయలుదేరుతుందన్నారు. సాయంత్రం సమయంలో మదనపల్లె నుంచి 3.30గంటలకు ముదివేడు మోడల్ స్కూల్ నుండి 4.20గంటలకు బయలుదేరుతుం దన్నారు. ఈ బడిబస్సు సౌకర్యాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. మదనపల్లె డిపో-1 నుంచి బస్సుపాసులు పొందవచ్చునన్నారు.

## మంత్రి సత్యకుమార్‌ను కలిసిన పూర్వ విద్యార్థులు

మదనపల్లె, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :



మదనపల్లె జిఎంఆర్ పాలిటెక్నికల్ పూర్వ వి ద్యార్థులు మంత్రి సత్యకుమార్‌ను కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినం సందర్భంగా సోమవారం దర్మ వరంలో ఆయనను కలసి పుష్పగుచ్ఛం అందజేసి, శా లువకప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. 1991 -94బ్యాచుకు చెందిన పూర్వ విద్యార్థులు కేక్‌కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఆలయాల్లో పూజలు చేసి పేదలకు అన్నదానం నిర్వహించారు. మంత్రి ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ పాల్‌టెక్నికల్ కళాశాలకు చెందిన జి.రవికుమార్, శివ, అమూల్‌కుమార్, తది తరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమర్జనం

నిమ్మనపల్లె, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :



మండలంలోని ముష్టూరు పంచాయితీ ఎర్రప్పగా రిపల్లెలో వెలసిన వినాయక విగ్రహానికి భక్తి శ్రద్దల తో గ్రామస్థులు నిమర్జనం కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మదనపల్లె ఎమ్మెల్యే షాజ హాన్‌బాషా కుమారుడు జునైద్ అక్బర్ ముఖ్య అతి ధిగా హాజరై నియోజకవర్గంలోని ప్రజలందరిని ఆ గణపతి చల్లగాచూసి నియోజకవర్గ ప్రజలకు ఆయు రారోగ్యాను కల్పించాలని కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రజ లకు మేలు జరగాలని కోరారు. పోలీసులు ఎస్ఐ తిప్పేస్వామి నిమజ్జనం సందర్భంగా భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షులు రాజన్న, మండల పార్టీ ఉపాధ్య క్షులు జయరామ్, తవళం సర్పంచ్ రెడ్డప్ప, ముష్టూరు మాజీ సర్పంచ్ రమణ, మాజీ జడ్పిటిసి వెంకట క్రిష్ణ, మండల చౌకదుకాణపు డీలర్ల అధ్యక్షులు గంగాధర్, క్షేత్ర సహాయకుడు శంకర్, ఆసుపత్రి మాజీ చైర్మెన్ శ్రీపతి తదితరులు పాల్గొన్నారు.

## మిట్స్‌లో ఘనంగా ప్రపంచ ఓజోన్ దినోత్సవం

కురబలకోట, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :



కురబలకోట మండలంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అడ్వైజర్ డాక్టర్ తులసీరామ్‌నాయుడు మాట్లాడుతూ ప్రతి ఏడాది ఓజోన్ దినోత్సవాన్ని పౌర పరిరక్షణ కోసం అంతర్జాతీయ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతోందన్నారు. ఈ రోజుల్లో మనం తీసుకునే ప్రతి నిర్ణయం ఓజోన్ పొరను దెబ్బతీస్తోంది. భూతాపం పెరిగినా, వానలు కురవకపోయినా, అడవులు తగ్గిపోయినా, కాలుష్యం ఎక్కువైనా ఇలాంటి అనర్థాలన్నీ ఓజోన్ పొరను దెబ్బతీసేవే అన్నారు. 1987లోనే దీనిపై నిర్ణయం తీసుకొన్నా ఇప్పటికీ అది అమలు కాలేదన్నారు. దీనిపై ప్రతి ఒక్కరూ అవ గాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ విభాగాధిపతి రంజిత్ భాస్కరన్, ఫస్ట్‌ఇయర్ కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రమోహన్, డాకటర్ రష్మీరాయ్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా ప్రవక్త జన్మదిన మిలాదున్నబీ ర్యాలీ



జమ్మలమడుగు, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలందరూ చేస్తున్న మిలాదున్నబీ పండగ శాంతి యుత ర్యాలీ కన్నుల పండువగా నిర్వహించారు. సోమవారం ఉదయం 10 గంటలకు జ మ్మలమడుగు పట్టణంలోని జామియా మసీదు వద్ద ఆస్థాన ఏ కమాలియా పీఠాధిపతి సయ్యద్ షా సాదిక్ పాషా ఖాద్రి ఆధ్వర్యంలో వందలాది మంది ముస్లిం సోదరులు, చిన్నారులు, పెద్దలు కలిసి శాంతి ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ మెయిన్ బజార్, కూరగాయల మార్కెట్, పాత బస్టాండు, గాంధీ సర్కిల్, తాడిపత్రి రోడ్డు మీదుగా ఎంపీడీవో కార్యాలయం రోడ్డు, సాయిరాం థియేటర్ వద్దకు చేరుకుంది. అక్కడ పీఠాధిపతి మరియు గురువులు మహ్మద్ ప్రవక్త జన్మదిన మరియు ప్రవక్త మహిమలపై ప్రసంగించారు. అనంతరం పలగాడివీధి, గూడు మస్తాన్ వలీ దర్గావద్దకు చేరుకున్నారు. అక్కడ మహమ్మద్ ప్రవక్త జీవిత కాలంలో ఇస్లాం మతం కోసం మరియు ప్రజలకు ప్రవక్త చూపిన మహిమల గురించి పీఠాధిపతి ప్రసంగిం చారు. ఈ శాంతతిఒయుత ర్యాలీలో పీఠాధిపతి సోదరులు, కుటుంబీకులు, ముస్లిం మైనార్టీ నాయకులు, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ కౌన్సిలర్ ముల్లాజానీ, కోఆప్షన్ సభ్యులు దఫేదార్ ఫయాజ్ బాషా, కౌన్సి లర్లు, పెద్దలు, చిన్నారులు వేలాది సంఖ్యలో పాల్గొని ప్రవక్తపై నినాదాలు చేస్తూ ర్యాలీ విజయవంతం చేశారు.

## మెడికల్ కాలేజీలను అందుబాటులోకి తేవాలి

జమ్మలమడుగు, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

మన రాష్ట్రంలో ఉన్న ప్రస్తుత ఏడాదికి ఎంబీబీఎస్ మెడికల్ సీట్లు సీఎం నారా చంద్రబాబునాయుడు 50 కేటాయించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఇటువంటి శుభ తరుణంలో ఈ మెడికల్ సీట్లను పెం చాల్సింది పోయి ఉన్న సీట్లను వద్దు అనడం సరికాదని వైసీపీ ఎస్సీ సెల్ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పలపాటి యోబు అన్నారు. అప్పటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి 17 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చే యడం జరిగింది. ఈ కాలేజీలను ప్రస్తుతం 5 కాలేజీలు అందఉబాటులోకి వచ్చాయని. కడప జిల్లాలో ఉన్న పులివెందుల మెడికల్ క ఆలేజీ కూడా ఒకటి. ఈ కాలేజీకి వచ్చిన 50 సీట్లను కూడా ప్రస్తుతం సీ ఎం, ఆరోగ్య శాఖామంత్రి ఈ సీట్లను తప్పనిసరిగా కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని అడగాల్సింది పోయి కేంద్రం సవరించడంపై మిన్నకుండడంలో కూటమ ప్రభుత్వం ఆంతర్యం అర్థం కాలేదన్నారు. వెనకబడిన రాయలసీమకు మెడికల్ సీట్లు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. మిగిలిన మెడికల్ కాలేజీను కూడా కేంద్రం నుంచి నిధులు తెప్పించి పూర్తి చేయాలన్నారు.

## ఘనంగా-మిలాదున్‌నబీ-ఉత్సవాలు

పెద్దమండ్యం సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



మండలంలోని ముస్లీం సోదరులు మి లాదున్‌నబీ ఉత్సవాలను ఘనంగా జరుపు కున్నారు. మిలాద్‌ఉన్‌నబీ అంటే మహు మ్మద్ ప్రవక్త జన్మదినమని కొలుస్తారు. గ తవారం రోజులుగా మహుమ్మద్ ప్రవక్త జ న్మదినాన్ని పురస్కరించుకుని దివ్యఖురాన్ గ్రంథాన్నిపఠించి వాటిసారాంశాన్ని ప్రజల కు హజరత్‌లు, వివరించారు. అనంతరం సోమవారం ప్రవక్తజన్మదినం కావడంతో గ్రామంలోని హిదూ, ముస్లీం సోదరులకు మహుమ్మద్ మైనార్టీ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతీ సంవత్సరం ఈ కార్యక్రమ ం ఆ నవాయితీగా నిర్వహించడం జరుగుతుందని మతపెద్దలు అన్నారు. అనంతరం దర్గావద్ద చదవింపులు గా వించి జెండాలను ఆవిష్కరించి చదివింపులు గావించారు. ప్రసాదాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య




వైవీయూ, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:

భారతదేశం గర్వించదగ్గ ఇంజనీర్‌లలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య మొదటి స్థానంలో ఉంటారని ఆ యన సేవలు నిరుపమానమైనవని గంజికుంట ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీంద్రనాథ్ అన్నారు. విశ్వేశ్వ రయ్య 163వ జయంతి వేడుకలు జాతీయ ఇంజనీర్స్ దినోత్సవం సందర్భంగా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీ ర్స్ లోకల్ సెంటర్ హౌసింగ్ బోర్డు కాలనీలో జరిగాయి. భారతరత్న విశ్వేశ్వరయ్య విగ్రహము వరకు లోకల్ సెంటర్ ఛైర్మెన్ ఆదినారాయణరెడ్డి, సెక్రటరీ వెంకటేశ్వరరావు, గంజికుంట ఫౌండేషన్ వ్యవస్థాం కులు రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో కమిటి సభ్యులతో ఇంజనీర్స్, మునిసిపల్ లైసెన్సు యేట్స్‌లతో భారి ర్యాలీ నిర్వహించారు. పూలమాలల అలంకరణతో, పూజలతో, మానవ హారంగా విశ్వేశ్వరయ్య సర్కిల్ మనోహరంగా కళకళలాడింది. ఇంజనీర్‌లు విశ్వేశ్వరయ్యకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గంజి కుంట వ్యవస్థాపకులు రవీంద్రనాథ్ మాట్లాడుతూ భారతతర్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య పర్యవేక్షణలో కట్టిన పెద్ద పెద్ద ఆనకట్టలు, భారి ప్రాజెక్టులు, రైల్వే బ్రిడ్జిలు తదితర ఎన్నో అద్భుతమైన కట్టడాలను ఆ యన ఇంజనీరింగ్ ప్రతిభతో నిర్మించారన్నారు. ఇప్పటి ఇంజనీర్‌లు కూడా ఆయనను ఆదర్శంగా తీసుకొని ఉత్తమ ఇంజనీరింగ్ ప్రతిభ చూపాలన్నారు. అదే విధంగా విద్యా అవసరాలకై 1989 నుండి ఐఇఎల్‌సి ప్రారంభించి నిస్వార్ధ సేవలు అందించిన సీనియర్ సభ్యులకు, ప్రముఖ ఇంజనీర్‌లకు గంజికుంట ఫౌం డేషన్ వారిచే శాలువా, పూలమాల, విశ్వేశ్వరయ్య చిత్రపటంలతో మోహనరామిరెడ్డి, బిటి ప్రసాద్, గోపాల్, గౌరి శంకర్, వి. రామచంద్రారెడ్డి, వి. వేణుగోపాల్‌రెడ్డి, రామచంద్రమూర్తి,బ్రహ్మానందరెడ్డి, కర్నా టి చంద్రశేఖర్‌రెడ్డి, టి. కిశోర్‌కుమార్‌లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్‌లు పాల్గొన్నారు.

## ఊరిస్తున్న నామినేటెడ్ పోస్టులు - అదృష్ట జాతకులు ఎవరో?

రైల్వేకోడూరు,సెప్టెంబర్ 16,ప్రభాతవార్త:

రైల్వేకోడూరు నియోజకవర్గంలో గత ఎన్నికలలో పనిచేసిన ప్రముఖ రాజీకయ నాయకులు నామినేటెడ్ పదవులను ఆశిస్తున్న విషయం విధితమే,ఈ నేపథ్యంలో గత రెండు వారాల క్రితం విజయవాడలో ముం చెత్తిన వరదల వలన పూర్తిగా నామినేటెడ్ పదవుల కోసం ఆశావాహులు ప్రయత్నం చేసి వరదల కారు ణంగా విజయవాడకు వెళ్లాలంటే వరదలలో పనిచేస్తున్న అధికార యంత్రాంగం ఈ పోస్టులను పక్క నపెట్టిన విషయం తేటతెల్లమైంది.ఏది ఏమైనప్పటికీ రైల్వేకోడూరు నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ, బిజెపి, జనసేన పార్టీలకు చెందిన అతిరథ మహారథులు ఎవరికి వారుగా పోస్టుల కోసం ప్రయత్నాలను ముమ్మరం చేశారు. అయితే అధిష్టానం ఎవరైతే ఆశిస్తున్నారో వారందరి రాజకీయ అనుభవాలు మరియు గుణగుణాలు సేకరించి ఎవరికి ఇవ్వాలో అనిత నమునకులవుతున్న సందర్భంలో ఆశావహుల్లో ఒకింత ఆసక్తి రేకెత్తించింది. ఏది ఏమైనప్పటికీ పూర్తిస్థాయిలో రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలా లలోని ప్రముఖ రాజకీయ నాయకులు నామినేటెడ్ పోస్టులు పట్ల ఆసక్తికరంగా ప్రయత్నాలను ప్రారంభిం చారు. ఇటీవల ప్రచారం మాధ్యమాల్లో రకరకాలుగా పోస్టులు విషయాలను వెలుగులోకి వచ్చిన సందర్భం లో మరింత టెన్షన్ మొదలైందని పట్టణంలో జోరుగా ప్రచారం సాగుతుంది,రెండు రోజుల్లో ఈ పోస్టులు విషయం వెలుగులోకి వచ్చే అవకాశం మెండుగా ఉంది.

## ఉపాధిలో సామాజిక తనిఖీలు

అట్లూరు,సెప్టెంబర్ 16,ప్రభాతవార్త:

మండలంలోని 12 గ్రామపంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గత సంవత్సరం ఏప్రిల్ 23 నుండి 24 మార్చి వరకు పంచాయతీలో జరిగిన వివిధ రకాలైన పనులు కు ఆరు కోట్లు రూపాయలు ఉపాధి పనులకు ఖర్చు చేయడం జరిగింది.జరిగిన పనుల పై క్షేత్రస్థాయిలో ఏ డు రోజులు పాటు ఎస్ఆర్పి భాస్కర్ ఆధ్వర్యంలో 19 విడత సామాజిక తనిఖీ.21వ తేదీ ఓపెన్ ఫోరం నిర్వహించడం జరుగుతుందని ఏపిఓ జయచంద్రబాబు తెలిపారు.

## మిలాదున్నబీ ర్యాలీలో ప్రముఖులు

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:

కడప నగరంలో మహా ప్రవక్త హజరత్ ముహమమద్ సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదిన సందర్భం గా మిలాద్ జులూస్ (ర్యాలీ)లో ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్, నగర ప్రములకు, రాజ కీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేతన్న నేస్తం ద్వారా రుణాలు ఇచ్చి ఆదుకోవాలి

**వేంపల్లె, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :**



రాష్ట్రంలో సుమారు 2లక్షల మంది మగ్గం నేసే కార్మికులు ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నేతన్ననేస్తం ద్వారా రుణాలు ఇచ్చి ఆదుకోవాలని జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక పార్టీ జతీయ అధ్యక్షుడు అవ్వారు మల్లికార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేంపల్లెలో సోమవారం ఆయన కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30న రాష్ట్రంలో అన్ని జిల్లా కలెక్టరేట్ల ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ చేతివృత్తుల నాయకులు గూడూరు రామచంద్ర, డాక్టర్ సుబ్రహ్మణ్యం, కమలాపురం అధ్యక్షులు రమణ, తదితరులు పాల్గొన్నారు.

## హంసవాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీరంగడు

**పులివెందుల రూరల్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త :**

పులివెందులలోని పురాతన చరిత్ర కలిగిన శ్రీరంగనాథస్వామి ఆలయ నూలుపూజోత్సవాలు సోమవారంతో ఘనంగా ముగిశాయి. గత తొమ్మిది రోజులుగా ఇక్కడ వైభవంగా నూలుపూజోత్సవాలను నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి ఉత్సవ మూర్తులు హంసవాహనంపై ఆశీనులై భక్తులకు దర్శనమిచ్చారు.

## నేటి నుంచి స్వచ్ఛతాహి సేవకు సిద్ధం కావాలి

**తంబళ్లపల్లె, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలంలో మంగళవారం నుంచి అక్టోబరు 1 వరకు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల నిర్వహణకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఎంపీడీవో సురేంద్రనాథ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 17న గ్రామ పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, డ్వాక్రా, ఉపాధి సిబ్బంది విద్యార్థులతో కలిసి హ్యూమన్ చైన్ ఏర్పాటు, స్వచ్ఛత, పరిసరాల పరిశుభ్రతపై ర్యాలీ చేయాలన్నారు. ఈనెల 17 నుంచి అక్టోబరు 2 వరకు పలు సేవా, స్వచ్ఛ, శ్రమదానం తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కార్యక్రమం నిర్వహణపై ప్రతి రోజు ఫొటోలు, వీడియోలు యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని ఎంపీడీవో తెలిపారు.

## చివరి రోజున లంబోధరునికి ఘనంగా పూజలు

**సిద్దవటం, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**



సిద్దవటం మండలం జంగాలపల్లె గ్రామ పంచాయతీ కమ్మపాలెం గ్రామంలో వినాయక చవితి వేడుకల్లో భాగంగా 9 రోజులు పూజలు అందుకున్న లంబోధరుడు సోమవారం గంగమ్మ ఒడిలోకి శోభాయాత్రగా నిమజ్జనానికి బయలుదేరాడు. దారి పొడవునా భక్తులు వివిధ రకాల పూలు, గణపతికి సమర్పిస్తూ తమ మొక్కులు చెల్లించుకున్నారు. 5 కేజీల స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని వేలం పాటలో రాజంపేట అసెంబ్లీ తెలుగు యువత ఉపాధ్యక్షుడు ఏటూరి నాగభూషణం నాయుడు కుటుంబీకులు రూ.60వేలకు దక్కించుకున్నారు. ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెదేపా రాజంపేట నియోజకవర్గ యువ నాయకులు దారపు నేని రాజా నాయుడుకు ఘనంగా సత్కరించి స్వామి వారి ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గత 26 సంవత్సరాలుగా వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని వచ్చిన భక్తులకు అన్న ప్రసాదాలు ఏర్పాటు చేశామని రాష్ట్ర సీఎం చంద్రబాబునాయుడుకు ఎల్లవేళలా గణనాథుడు ఆశీర్వాదాలు ఉండాలని కోరుకున్నారు.

## కడప-చెన్నై రహదారిలో లారీ దగ్ధం

**సిద్దవటం, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**



కడప-చెన్నై జాతీయ రహదారిపై లారీ ముద్దనూరు నుంచి చెన్నైకి ఇసుక తీసుకెళ్తుండగా ఒక్క సారిగా ఇంజిన్‌లో మంటలు చెలరేగి లారీ దగ్ధమైంది. మండలంలోని మాధవరం-1 పరిసర ప్రాంతంలోని గ్యాస్ గోడౌన్ వద్దకు రాగానే లారీ ఇంజిన్ నుంచి మంటలు చెలరేగాయి. విషయాన్ని గ్రహించిన లారీ డ్రైవరు ప్రసాద్ కిందికి దిగాడు. ఈ మేరకు పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడి లారీ దగ్ధమైంది. విషయం తెలుసుకున్న ఒంటిమిట్ట సీఐ కృష్ణంరాజు నాయక్, సిద్దవటం ఎస్సై చిరంజీవి చేరుకొని ప్రమాదఘటనపై విచారించారు. ఈ సంఘటనతో కడప - చెన్నై జాతీయ రహదారిపై 2 కి.మీ వరకు వాహనాలు పూర్తిగా నిలిచిపోయాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. అనంతరం పోలీసులు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

## కామ్రేడ్ సీతారాం ఏచూరికి ఘన నివాళి

**జమ్మలమడుగు, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**



ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీ కాలనీలో సోమవారం ఇటీవల ఢిల్లీ ఎయిమ్స్‌లో మరణించిన సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు పిచ్చికె బాబు మాట్లాడుతూ చెన్నైలో స్థిరపడిన తెలుగు కుటుంబంలో జన్మించిన సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుంచే తాను నమ్మిన సిద్ధాంతం కోసం పేద ప్రజల అభ్యున్నతి కోసం పోరాటాలు చేశారని ఆయన సేవలను కొనియాడారు. మాదిగ ఉప కులాల షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ చేపట్టిన అనేక సమావేశాలకు స్వయంగా హాజరయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ సీనియర్ నాయకులు ఆర్.రామన్న, ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నియోజకవర్గ ఇన్‌ఛార్జి చిన్నయ్య, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు మేకల ఆంజనేయులు, ఎంఈఎఫ్ జిల్లా జాయింట్ సెక్రటరీ కొండయ్య, నియోజకవర్గ అధ్యక్షులు బాల ఓబయ్య, ప్రధాన కార్యదర్శి ఓబులేసు, చంద్రకుమార్, రాంపుల్లయ్య, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్రప్పస్వామిని దర్శించుకున్న భూపేష్‌రెడ్డి



**జమ్మలమడుగు, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**

మైలవరం మండలం గుర్రప్ప స్వామిని సోమవారం జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని బుక్కపట్నం ఆర్అండ్ఆర్ కాలనీకి చెందిన పాలశేర్ విందుకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, మల్లికార్జున, ఆలయ కమిటీ వారు ఎన్‌డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగవైభవంగా వినాయక నిమర్జనం

**రామసముద్రం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :**



మండలంలోని గణపతి నిమర్జనాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. జై భోలో గణేష్ మహారాజ్‌కు జై అంటూ నిమర్జనం చిన్నారులు, పెద్దలు కేరింతలతో నిమర్జనాలు చేశారు. మండలంలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో వినాయక నిమజ్జనం ఘనంగా జరిగింది. వినాయక చవితి పండగ అయిన సందర్భంగా ఏర్పాటు మండలంలోని ఆంజినేయస్వామి కాలనీలో అంగరంగ వైభవంగా బొజ్జగణపయ్యకు నిమజ్జనం జరిగింది. వినాయకుని నిమజ్జనంలో ఎలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు గట్టి పోలీస్‌బందోబస్తు నిర్వహించారు. చెరువులో వినాయకుని నిమజ్జనం ప్రశాంతంగా జరిగింది. అంబేద్కర్ సర్కిల్‌లో బాణసంచాపేల్చుతూ సాగింది. నిమజ్జనం సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. వినాయకస్వామి కేరళ వాయిద్యాల మధ్య గొప్ప ఊరేగింపు యువకులు మహిళలు, రంగులు చల్లుకొని సంతోషంగా వినాయకుని నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ గట్టిబందోబస్తు నిర్వహించారు. అనంతరం చెరువుల వద్దకు తీసుకెళ్లి వినాయక విగ్రహాలు నిమజ్జనం చేశారు.

### ముగ్గు గనిని దోచుకున్న ఘనుడికి

## గుణపాఠం చెప్తాం : మంత్రి మండిపల్లి



**రాజంపేట, సెప్టంబర్16, ప్రభాతవవార్త :**

ప్రపంచంలోని ప్రఖ్యాతి గాంచి ఏపీ రాష్ట్ర ఆదాయానికి తలమానికమైన మంగంపేట ముగ్గురాయిని నిలువునా దోచుకుని వేల కోట్ల రూపాయలు అక్రమంగా దండుకున్న అప్పటి ప్రభుత్వంలోని ఘనిడికి ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం తగిన గుణపాటం చెబుతుందని రాష్ట్ర రవాణా, మరియు యువకజన క్రీడా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. సోమవారం ఓబులవారిపల్లె మండలంలోని ముగ్గురాళ్ల గని ప్రాంతంలో ఉన్న డేంజర్ జోన్ లకు చెందిన మూడు గ్రామాలైన కాపుపల్లె, రెండు దళితవాడ ప్రజలకు పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి పార్టీ ఇన్‌చార్జి ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించిన సభకు మంత్రి ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం కొంత మంది చేతుల్లోనే పాలన జరిగిందన్నారు. ఆ పాలకులు పదవులను అడ్డు పెట్టుకొని ప్రజా ధనాన్ని దోచుకోవడమే కాకుండా ప్రభుత్వ కజానాను కొల్లగొట్టారన్నారు. అలాంటి అవినీతి పాలకుల్లో ప్రప్రదమైన కబ్జా కొరు పాలకుడు అన్నమయ్య జిల్లా వారే కావడం రాష్ట్రానికి ఎంతో అపకీర్తి అన్నారు. ఏటా వేల కోట్లు ఆదాయాన్ని గడించి పెట్టే మంగంపేట ముగ్గురాయిని దోచుకొని అక్రమ సంపాదనతో కోట్లకు పడగలెత్తిన ఘనుడు అప్పటి రాష్ట్ర గనుల శాఖా మంత్రేనని అన్నారు. అలాంటి అవినీతి పాలకులు తెలుగు దేశం ప్రభుత్వంలో బూతద్దాలు పెట్టినా దొరకరు అన్నారు. నీతికి, నిబద్దతకు, సుపరిపాలన అందించేందుకు పేరు తెచ్చుకున్న పార్టీనే తెలుగు దేశం పార్టీ అని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన మంత్రులనఉ కానీ ప్రజా ప్రతినిధులను కానీ ప్రభుత్వ శాఖలో అధికారులనైనా ఎంతటి వారైనా ఉపేక్షించకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి, కూటమి ప్రభుత్వం శిక్షస్తుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మంగంపేట ప్రాంత వాసులకు ఎల్లవేళలా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం ముందుంటుంది అన్నారు. ఇన్‌చార్జి రూపానంద రెడ్డి మాట్లాడుతూ ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటలో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తానన్నారు. ఎలాంటి సమస్యనైనా తన దృష్టికి తెస్తే పరిష్కరిస్తానన్నారు. అనంతరం మంగంపేట పంచాయితీ తరపున తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అనుమల గుండం చంద్రమోహన్ మాట్లాడుతూ మండలంలో తాహశీల్దార్ తీరు సరిగా లేదన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వ అధికారి అయిన తాహశీల్దార్ ప్రజల పైనే తప్పుడు కేసులు బనాయించి అమాయక ప్రజలను కేసుల్లో ఇరికించడం జరిగిందన్నారు. ఈమె అరాచకాలకు అవినీతి పనులకు అక్రమ కేసుల పట్ల హైకోర్టును ఆశ్రయించి అధిక ఖర్చుతో అతి కష్టం మీద బెయిల్ పొందాల్సిన పరిస్థితులు వచ్చాయన్నారు. ప్రజలపై కచ్చలతో పని చేసే ఇలాంటి అధికారి పట్ల పై స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమమంలో జెసీ, సబ్ కలెక్టర్ నైదియా దేవి, డియస్‌పి నాంపల్లె సుధాకర్, తాహశీల్దార్ పీర్ మున్నీ, ఎంపీడీఓ విజయా రావు, స్థానిక నాయకులు సర్పంచ్ సుధాకర్, జెడ్పీటీసీ లక్ష్మీనరసయ్య, టిడిపి నాయకులు కల్లా చలపతి, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొని ఇల్ల పట్టాలను మంత్రి ద్వారా కొంత మందికి పంపిణీ చేశారు.



## ఈ క్రాప్ గడువు పెంచాలి

**లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**

ఖరీఫ్లో సాగు చేసిన పంట ఎండిపోయిందని ఈక్రాప్ గడువు పెంచాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి పేర్కొన్నారు సోమవారం కు కుర్నూతల పంచాయతీలో సాగుచేసిన వేరుశనగ పంట ఎండిపోతుందని అధికారులు కోరారు. వ్యవసాయ అధికారులు అన్నమయ్య జిల్లాలో పర్యటించి పండుతున్న వేరుశనగ ఇతర పట్టణంలో పరిశీలించి ఈ క్రాస్ పంట నమోదు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం రైతులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి



**లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని అనంతపురం గ్రామపంచాయతీ లో వెలసిన గంగమ్మ ఆలయంలో సోమవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణాధికారి మారుతి ప్రసాద్, ఆలయ పూజారి ఆదిమూలం రామచంద్ర యాదవ్, ఆదిమూలం రెడ్డి శేఖర్ యాదవ్ లు మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికారు. ఆలయ మండపంలో ముఖ్య అతిథులకు ఆలయ అర్చకులు వేదాశ్వీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారక నాథ రెడ్డి, టిడిపి మండల యువ నాయకులు మాజీ ఎంపిటిసి మదన్మోహన్, వెంకటేశ్వర్లు గురుస్వామి, ఆలయ పూజారులు చెల్లు రవికుమార్ యాదవ్, చెల్లు సురేంద్ర యాదవ్, ఆలయ సిబ్బంది మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విషంతాగి వివాహిత ఆత్మహత్యాయత్నం

**రామసముద్రం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :**



ఆటో నడపగా వచ్చే డబ్బులంతా మద్యానికి ఖర్చు పెడుతున్నాడని ఓ వివాహిత రామసముద్రం మండలం కుదురుచీమనపల్లెకు చెందిన ఆటో డ్రైవర్ జబ్బార్, పగలంతా ఆట నడిపి వచ్చే డబ్బు సాయంత్రం మద్యానికే ఖర్చు పెట్టేవాడు. ఈ విషయమై ఆయేషా సోమవారం భర్తను నిలదీసి గొడవపడింది. భర్త భార్యను కొట్టడంతో ఆమె మనస్థాపం చెంది, ఇంట్లోని విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా మదనపల్లెకు తరలించారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి "ప్రజాదర్బార్"

- రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



**చిన్నమండెం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :**

జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి "ప్రజాదర్బార్" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి చిన్నమండెం మండలం బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసం నందు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఏ ఒక్కరు సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ఈ ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక పరిష్కారం ఇస్తోందన్నారు. దీంతో ప్రజా సమస్యల పరిష్కారం కోస ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వచ్చే సమస్యలన్నీ ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు తెలియజేసి తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి ప్రజాదర్బార్ కార్యక్రమానికి ప్రజలు విశేష సంఖ్యలో హాజరైయ్యారు.

## రూ.48,116 పలికిన చక్కావాండ్లపల్లె వినాయకుడి లడ్డు

**గాలివీడు, సెప్టెంబర్ 16(ప్రభాతవార్త):**



మండల కేంద్రంలోని చక్కావాండ్లపల్లె వినాయకుడి లడ్డు రూ. 48,116 కు రేవనూరి రాజ్‌కుమార్ వేలంపాటలో దక్కించుకున్నారు. వారం రోజులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో ఆ లంబోదరుణ్ణి పూజించిన గ్రామ ప్రజలు అనంతరం నిమజ్జన మహోత్సవాన్ని కూడా బాణసంచా, డప్పులు, వాయిద్యాల మధ్య అత్యంత వైభవోపేతంగా శోభాయాత్ర నిర్వహించారు. చివరి ఘట్టంగా స్వామి వారి లడ్డు ప్రసాదం, చెరుకులు, పట్టు వస్త్రాలను వేలంపాటలో దక్కించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన యర్రగుంట్ల విద్యార్థులు

**యర్రగుంట్ల, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**



కడపలో సెప్టెంబర్ 14, 15 తేదీలలో టెంపుల్ ఆఫ్ స్పోర్ట్స్ అకాడమీ నిర్వహించిన 1వ ఓపెన్ స్టేట్ తైక్వాండో ఛాంపియన్ షిప్ 2024 జరిగింది. పది బంగారు పథకాలు, నాలుగు వెండి పథకాలు, ఒక కాంస్య పత్రం సాధించారు. ఈ పోటీలలో పురుషులు సీనియర్ విభాగంలో బంగారు పథకాలు రెండు, వెండి పతకం ఒకటి సాధించారు. సీనియర్స్ మహిళా విభాగంలో బంగారు పతకాలు రెండు, వెండి పతకం ఒకటి, కాంస్య పధకం ఒకటి సాధించారు. జూనియర్ విభాగంలో బంగారు పతకాలు రెండు, వెండి పధకాలు రెండు వచ్చాయి. సబ్ జూనియర్ విభాగంలో 4బంగారు పతకాలు సాధించారు. సీనియర్ విభాగంలో ఎస్.అమానుల్లా, డి.సుజయ్ షాలోమ్, బంగారు పధకం సాధించారు. ఎస్.హసనైను వెండి పధకం సాధించారు. గర్ల్స్ విభాగంలో మహిత, రిషిత బంగారు పధకం సాధించారు. యం.గమన వెండి పధకం, యం.గగన కాంస్య పధకం సాధించారు. జూనియర్స్ విభాగంలో బాలసాయి సాత్విక్, చంద్రకాంత్ బంగారు పధకం, పి.ఎస్ షామీర్ హుస్సేన్, ఎస్.యజ్ఞహిత్ రెడ్డి వెండి పధకం సాధించారు. సబ్ జూనియర్స్ విభాగంలో పి.రెడ్డి సాకేత్, సి.వెంకటసాయి తులసీనాథ్, పి.యశ్వంత్, యం.కార్తీక్ బంగారుపధఖం సాధించినట్లు సీనియర్ మాస్టర్ వి.సుమన్ బాబు, యర్రగుంట్ల కోచ్ జాకట దినేష్ తెలిపారు. వివిధ జిల్లాల నుంచి సుమారు 300మంది ఈ పోటీల్లో పాల్గొన్నట్లు వారు వివరించారు. గ్రాండ్ మాస్టర్ యం.నాగూర్, మాస్టర్ ఇంటర్నేషనల్ తైక్వాండో అకాడమీలో శిక్షణ పొందుతున్నట్లు వివరించారు. యర్రగుంట్ల జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్ నందు శిక్షణ ఇవ్వబడుతుందని వారు తెలియజేశారు.

## ఏపీయూడబ్ల్యూజే కార్యనిర్వాహక కార్యదర్శిగా ఉమా మహేశ్వరి

**ఖాజీపేట, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**



ఏపీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కమిటీలో ఖాజీపేట మండలం ఆంజనేయ కొట్టాలు గ్రామానికి చెందిన వనిపెంట ఉమామహేశ్వరిని జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శిగా ఎన్నుకున్నారు. కేటీవీ లో జర్నలిస్ట్‌గా మరియు యాంకర్‌గా పనిచేస్తున్న ఉమా మహేశ్వరి ఏపీయూడబ్ల్యూజే కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడంతో ఆమెను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తన నియామకంకు సహకరించిన రాష్ట్ర కార్యదర్శి రామసుబ్బారెడ్డికి, సాయంకాలం దినపత్రిక ఎడిటర్ వెంకటరెడ్డి ఇతర పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్ట్ సమస్యలపై పోరాటంలో తన వంతు భాగస్వామ్యం వహిస్తానని ఆమె తెలిపారు.

## ఖాజీపేటలో ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

**ఖాజీపేట, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన ఖాజీపేటలో సోమవారం మిలాద్ ఉన్ నబి వేడుకలు ఘనంగా జరిగాయి. మిలాద్ ఉన్ నబి సందర్భంగా ముస్లింలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఖాజీపేట బస్టాండ్ సర్కిల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ కమళాపురం రోడ్డు మీదుగా వెళ్లి అమ్మవారి శాల, నాలుగు రోడ్ల కూడలి నుంచి బైపాస్ రోడ్డు మీదుగా బస్టాండ్ సర్కిల్ చేరుకొని సర్వర్ ఖాన్ పేట వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా మహమ్మద్ ప్రవక్తను స్మరిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఖాజీపేట మెయిన్‌బజార్ మసీదు, ఇబిసి కాలనీలో మసీదు, సర్వర్ ఖాన్ పేట మసీదులో మిలాద్ ఉన్ నబి పండుగను పురస్కరించుకొని మతాలకు అతీతంగా ముస్లింలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఫయాజ్, ముస్లిం మతపెద్దలు, ముస్లిం మైనార్టీలె నాయకులు, ఇమామ్‌లు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వికసిత భారత్ వికసిత ఆంధ్రప్రదేశ్ కై బిజెపిలో సభ్యత్వం పొందండి

**ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడి నాయకత్వంలో వికసిత్ భారత్ నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగుతున్న భారతీయ జనతా పార్టీలో సభ్యత్వం పొందాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి ప్రదీప్‌కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక 31వ వార్డు నేతాజీ నగర్ రెండవ వీధిలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన నేతృత్వంలో ప్రొద్దుటూరు అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు. కులమతాలకు ప్రాంతాలకు అతీతంగా యావత్తు దేశ ప్రజలను వికసిత భారత్ వికసిత ఆంధ్రప్రదేశ్‌కు మద్దతు ఇస్తుందని తెలిపారు. మహా యజ్ఞంలో ప్రజలంతా భాగస్వామివై భారతీయ జనతాపార్టీకి మద్దతు పలుకుతూ బిజెపి సభ్యత్వం నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు గురుప్రసాద్, శశి, రవిశంకర్, వెంకటేశ్వర్లు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

